పంట రుణాల లక్ష్యం సాధించాలి

- మహబూబ్‌నగర్ కలెక్టర్ విజయేందిరబోయి

పోస్టర్ ఆవిష్కరిస్తున్న కలెక్టర్ విజయేందిర బోయి

మహబూబ్‌నగర్ కలెక్టరేట్, డిసెంబర్ 18 : బ్యాంకర్లు పంట రుణాల లక్ష్యం సాధించాలని కలెక్టర్ విజయేందిరబోయి సూచించారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో బ్యాంకర్లతో డీసీసీ, డీఎల్ ఆర్సీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బ్యాంకర్లు నిర్దేశించుకున్న లక్ష్యాల సాధనలో భాగంగా సంబంధిత వర్గాలకు సకాలంలో రుణాలు అందజేసి వంద శాతం లక్ష్యం సాధించాలని సూచించారు. వార్షిక రుణ ప్రణాళిక 2024-25 సంవత్సరం సెప్టెంబర్ చివరి నాటికి 45.78శాతం లక్ష్యం సాధించినట్లు తెలిపారు. నాబార్డ్ డీడీఎం షణ్ముఖచారి మాట్లాడుతూ వ్యవసాయ మౌలిక వసతుల రుణం కింద రూ.63.56కోట్ల రుణం అందించినట్లు తెలిపారు. ఆర్‌బీఐ లీడ్ డిస్ట్రిక్ట్ అధికారి పృథ్వీ మాట్లాడుతూ ఇన్‌యాక్టివ్(వాడకుండా) ఉన్న బ్యాంక్ అకౌంట్లను కేవైసీ, ఈకేవైసీ చేసి తిరిగి వాడుకలోకి బ్యాంకర్లు తీసుకురావాలన్నారు. అనంతరం డిజిటల్ సేవ మోడల్ సీఎస్‌సీ సెంటర్ ఏర్పాటు పోస్టర్లను ఆవిష్కరించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ శివేంద్రప్రతాప్, లీడ్‌బ్యాంక్ మేనేజర్ కల్వ భాస్కర్, సీఎస్‌సీ స్టేట్ ప్రాజెక్టు మేనేజర్ హరికృష్ణకుమార్, జిల్లా మేనేజర్ అనిల్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

గర్భిణులకు మెరుగైన వైద్యం అందించాలి..

గండీడ్, డిసెంబర్ 18 : ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో గర్భిణులకు క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు నిర్వహించాలని కలెక్టర్ విజయేందిర బోయి అధికారులను ఆదేశించారు. బుధవారం మండల కేంద్రంలో ప్రభుత్వ దవాఖానలో ఎమర్జెన్సీ వార్డును పరిశీలించారు. అనంతరం జెడ్పీహెచ్‌ఎస్‌ను తనిఖీ చేయగా, వంట గదిలో బొగ్గులు, విరిగిన కుర్చీలు అపరిశుభ్రంగా కనిపించడంపై ఆగ్రహం చెందారు. మధ్యాహ్న భోజనం మెనూ పాటించకపోవడంపై అసహనం వ్యక్తం చేశారు. అక్కడి నుంచి తాసీల్దార్ కార్యాలయానికి చేరుకొని ఇందిరమ్మ ఇండ్ల సర్వేపై ఆరా తీశారు. ఎంపీడీవో, తాసీల్దార్ కార్యాలయాల మధ్య నిర్మిస్తున్న ప్రహరీపై ఫిర్యాదు రావడంతో ఒకే ప్రహరీ నిర్మించాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీవో దేవన్న, తాసీల్దార్ నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

బాలికలు జీవన ప్రమాణాలు మెరుగుపర్చుకోవాలి

విద్యార్థినులకు అవగాహన కల్పిస్తున్న శిక్షకురాలు

నారాయణపేట టౌన్, డిసెంబర్ 18 : బాలికలు తమ జీవన ప్రమాణాలను మెరుగుపర్చుకోవాలని ప్రిన్సిపాల్ యాదమ్మ సూచించారు. పట్టణంలోని సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో వాయిస్ 4 గర్ల్స్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో (ఈ నెల 13 నుంచి 23 వరకు) 10 రోజులపాటు విద్యార్థినులకు వివిధ అంశాలపై ప్రత్యేక శిబిరాలు (పరిచయ్) నిర్వహించి అవగాహన కల్పిస్తున్నారు. బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ యాదమ్మ మాట్లాడుతూ ఈ శిబిరాలలో బాలికలు యుక్తవయస్సులో వారి ఆరోగ్యం, ప్రాథమిక హక్కులు, హింస, భద్రత, సంస్కృతి తదితర అంశాల అవగాహన కల్పించనున్నట్లు చెప్పారు. భవిష్యత్‌లో సవాళ్లను అధిగమించడం, వివాదాలను పరిష్కరించుకోవడానికి సులభమైన మార్గాలను కూడా సూచించనున్నట్లు చెప్పారు.

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియ జేయునది ఏమనగా, Shaik Mohammed Bin Salam S/o Sri Shaik Salam, aged 47 years, Occ: Business, R/o H.No. 1-10-118/11/A/1, Behind Nalanda High School, S.S. Gutta, Mahabubnagar - **Applicant / Borrower,** Smt. Ishrath Begum W/o Sri Shaik salam, aged 63 years, Occ: House hold, R/o H.No.1-10-118/11/A/1, Behind Nalanda High School, S.S. Gutta, Mahabubnagar- **Co-Applicant / Property holder,** నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, జడ్చర్ల బ్రాంచ్ గారికి ఇబ్బీ ఆస్తిని తనఖా (Mortgage) పెట్టి అప్పు తీసుకోవటానికి దరఖాస్తు చేసియున్నారు. ఇబ్బీ ఆస్తి విషయములో ఎవరికైనా ఎలాంటి హక్కు గాని, ఆక్షేపణలు గాని ఉన్నయెడల ఈ క్రింది అడ్రస్సుకు (3) రోజుల లోపల తెలియ జేయగలరు. లేని పక్షంలో ఇబ్బీ ఆస్తిపై ఎలాంటి అభ్యంతరములు లేవని భావించి నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, జడ్చర్ల వారు షెడ్యూల్డ్ ఆస్తిని తనఖా పెట్టుకొని అప్పును మంజూరు చేయుదురు. తరువాత వచ్చిన ఆక్షేపణలు చెల్లనేరవు.

SCHEDULE OF THE PROPERTY:
All that the part and parcel of residential house plot No.48 total extent 198.33 Sq.yards, in Sy.Nos.292/2, 293, 294, 295 & 296 situated within the limits of Yenugonda, Mahabubnagar Dist.
Bounded by: East: Plot No.37, **West:** 25 ft road, **North:** Plot No.49, **South:** Plot No.47.

K. CHANDRA MOULI, B.Com., LLB
Advocate, New Gunj, Hanuman Nagar, Mahabubnagar. Cell: 9440330760

సోనా మసూరి @ రూ.2,659

నారాయణపేట టౌన్, డిసెంబర్ 18 : జిల్లా కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో బుధవారం 606 క్వింటాళ్ల సోనామసూరి ధాన్యం విక్రయానికి రాగా క్వింటాకు గరిష్ఠంగా 2,659 కనిష్ఠంగా రూ.2,240 ధర పలికింది. 21క్వింటాళ్ల హంసరకం విక్రయానికి రాగా, క్వింటాకు గరిష్ఠంగా రూ.2,400, కనిష్ఠంగా రూ. 1,920 ధర వచ్చింది. 1,171 క్వింటాళ్ల ఎర్రకందులు విక్రయానికి రాగా క్వింటాకు గరిష్ఠంగా రూ.9,055 కనిష్ఠంగా రూ.7,922 ధర పలికాయి. 384 క్వింటాళ్ల తెల్లకందులు విక్రయానికి రాగా క్వింటాకు గరిష్ఠంగా రూ.9,951 కనిష్ఠంగా రూ.8,259 ధర పలికినట్లు యార్డు సూపర్‌వైజర్ లక్ష్మణ్ తెలిపారు.

మానవ మనుగడకు మొక్కలు నాటాలి

మహబూబ్‌నగర్ అర్బన్, డిసెంబర్ 18 : మానవ మనుగడను కాపాడేందుకు మొక్కలు ఎంతో ఉపయోగపడుతాయని సుప్రబాత్ హెల్త్ క్లబ్ అధ్యక్షుడు పాండురంగం, నాయకుడు కృష్ణమోహన్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని బాలుర జూనియర్ కళాశాల మైదానంలో మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్‌రెడ్డితో కలిసి సుప్రభాత్ హెల్త్ క్లబ్ సభ్యులు వాకర్ ట్రాక్ చుట్టూ మొక్కలు నాటారు. నాటిన మొక్కలను సంరక్షించాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు.

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియ జేయునది ఏమనగా, Smt. Amgoth Vijaya Bai W/o Amgoth Vijay Naik, aged 43 years, Occ: House hold, R/o H.No.2-5/1, Mangampet thanda, Mangampet Village, Mohammedabad Mandal, Mahabubnagar Dist., **Applicant / Borrower / Property holder** నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, జడ్చర్ల బ్రాంచ్ గారికి ఇబ్బీ ఆస్తిని తనఖా (Mortgage) పెట్టి అప్పు తీసుకోవటానికి దరఖాస్తు చేసియున్నారు. ఇబ్బీ ఆస్తి విషయములో ఎవరికైనా ఎలాంటి హక్కు గాని, ఆక్షేపణలు గాని ఉన్నయెడల ఈ క్రింది అడ్రస్సుకు (3) రోజుల లోపల తెలియ జేయగలరు. లేని పక్షంలో ఇబ్బీ ఆస్తిపై ఎలాంటి అభ్యంతరములు లేవని భావించి నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, జడ్చర్ల వారు షెడ్యూల్డ్ ఆస్తిని తనఖా పెట్టుకొని అప్పును మంజూరు చేయుదురు. తరువాత వచ్చిన ఆక్షేపణలు చెల్లనేరవు.

SCHEDULE OF THE PROPERTY:
All that the part and parcel of residential house plot No.6 part total extent 253 Sq.yards, in Sy.No.363 situated within the limits of Mohammadabad Village & Mandal, Mahabubnagar Dist.
Bounded by: East: Land of Masaiah, **West:** 20 ft road, **North:** Plot No.6 part, **South:** Kaluva.

K. CHANDRA MOULI, B.Com., LLB
Advocate, New Gunj, Hanuman Nagar, Mahabubnagar. Cell: 9440330760

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియ జేయునది ఏమనగా,Reddi naik @ Katravath Redya Naik S/o Ligya @ Limbya Naik, aged 32 years, Occ: Mestri R/o H.No.5-67, Thuvwagadda thanda, Pagidyal Village, Gandeed Mandal, Mahabubnagar Dist., **Applicant / Borrower,** Smt. Katravath Bharathi W/o Sri Katravath Reddy Naik, aged 22 years, Occ: Tailor R/o H.No. 5-67, Thuvvagadda thanda, Pagidyal Village, Gandeed Mandal, Mahabubnagar Dist.,- **Co-Applicant / Property holder,** నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, జడ్చర్ల బ్రాంచ్ గారికి ఇబ్బీ ఆస్తిని తనఖా (Mortgage) పెట్టి అప్పు తీసుకోవటానికి దరఖాస్తు చేసియున్నారు. ఇబ్బీ ఆస్తి విషయములో ఎవరికైనా ఎలాంటి హక్కు గాని, ఆక్షేపణలు గాని ఉన్నయెడల ఈ క్రింది అడ్రస్సుకు (3) రోజుల లోపల తెలియ జేయగలరు. లేని పక్షంలో ఇబ్బీ ఆస్తిపై ఎలాంటి అభ్యంతరములు లేవని భావించి నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, జడ్చర్ల వారు షెడ్యూల్డ్ ఆస్తిని తనఖా పెట్టుకొని అప్పును మంజూరు చేయుదురు. తరువాత వచ్చిన ఆక్షేపణలు చెల్లనేరవు.

SCHEDULE OF THE PROPERTY:
All tha the part and parcel of residential house No.8-6/103 total extent 100.08 Sq.yards, RCC roof plinth area 580.50 Sq.fts., situated within the limitsof Thuvvagadda thanda H/o Pagidyal GP, Gandeed Mandal, Mahabubnagar Dist.
Bounded by: East: 12 ft road & House of Ambidas, **West:** House of Chinna Balya, **North:**Open place of Sali Bai, **South:** 12 ft road.

K. CHANDRA MOULI, B.Com., LLB
Advocate, New Gunj, Hanuman Nagar, Mahabubnagar. Cell: 9440330760

సర్వే పూర్తి చేయాలి

- నారాయణపేట కలెక్టర్ సిక్తా పట్నాయక్

సర్వేను పరిశీలిస్తున్న కలెక్టర్ సిక్తా పట్నాయక్

మద్దూర్ (కొత్తపల్లి), డిసెంబర్ 18 : ఇందిరమ్మ ఇండ్ల సర్వేను త్వరగా పూర్తి చేసి సర్వే యాప్‌లోని అన్ని వివరాలను సమగ్రంగా నమోదు చేయాలని నారాయణపేట జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అధికారులకు ఆదేశించారు. బుధవారం మద్దూర్ మండలకేంద్రంతోపాటు పెదిరిపాడు గ్రామంలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల సర్వేను ఆమె క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సర్వేను దరఖాస్తుల వారీగా క్షుణ్ణంగా పరిశీలించాలన్నారు. సర్వేలో ఏమైనా అనుమానాలు వస్తే ఉన్నతాధికారులను అడిగి నివృత్తి చేసుకోవాలని సూచించారు. అయితే కొన్ని తండాల్లో కొందరు వలస వెళ్లడంతో ఇండ్లు తాళాలు వేసి ఉన్నాయని సర్వే సిబ్బంది కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లగా వలస వెళ్లిన వారికి ముందస్తు సమాచారం ఇచ్చి ఒక రోజు ముందే టాంటాం వేయించి సర్వేకు వెళ్లాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఉదయం సాయంత్రం వేళల్లో సర్వే చేస్తే ప్రజలు అందుబాటులో ఉంటారని చెప్పారు. మండలకేంద్రంలో కొందరు మహిళలు గత కొన్నేండ్ల నుంచి తాము ఇక్కడే అద్దె ఇండ్లలో నివాసం ఉంటున్నామని, తమకు ఇండ్లు కట్టుకోవడానికి స్థలాలు లేవని కలెక్టర్‌కు విన్నవించిన ఆమె ఇండ్ల స్థలాలు లేని వారి కోసం పక్కా ఇండ్లు నిర్మించే విషయంలో ప్రభుత్వం త్వరలో నిర్ణయం తీసుకునే అవకాశం ఉందని వారికి వివరించారు. అనంతరం పెదిరిపాడులో ఇందిరమ్మ ఇండ్ల సర్వేను పరిశీలించారు. కలెక్టర్ వెంట మండల అధికారులు, సిబ్బంది ఉన్నారు.

ప్రభుత్వ స్థలాలను పరిశీలించిన కలెక్టర్

నారాయణపేట టౌన్, డిసెంబర్ 18 : పట్టణ శివారులోని పలు ప్రభుత్వ స్థలాలను బుధవారం కలెక్టర్ సిక్తాపట్నాయక్ పరిశీలించారు. కొండారెడ్డిపల్లి చెరువు మార్గంలోని 104 సర్వే నెంబర్‌లోని దాదాపు 20 ఎకరాల ప్రభుత్వ స్థలాన్ని కేంద్రీయ విద్యాలయం నిర్మాణం కోసం పరిశీలించారు. సింగారం చౌరస్తా సమీపంలో నూతన కలెక్టరేట్ వెనుకాల ఉన్న 31 సర్వే నెంబర్‌లో ఉన్న ప్రభుత్వ స్థలాన్ని జిల్లా మహిళా సమాఖ్య భవనం కోసం పరిశీలించారు. ఆయా స్థలాలకు సంబంధించి పూర్తి వివరాలతో కూడిన ప్రతిపాదనలు సిద్ధం చేసి నివేదిక ఇవ్వాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో డీఆర్డీవో మొగులప్ప, ఆర్డీవో రాంచందర్, తాసీల్దార్ అమరేందర్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు వైద్య పరీక్షలు

జడ్చర్ల, డిసెంబర్ 18 : మండలంలోని చిట్టబోయిన్‌పల్లి సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల, కళాశాలలో బాల్ ఆరోగ్య సంవర్ధిని ద్వారా నిర్వహించిన ఉచిత వైద్య శిబిరం రెండో రోజు బుధవారం కొనసాగింది. కిమ్స్ దవాఖాన కార్పొరేట్ సామాజిక బాధ్యత విభాగమైన కిమ్స్ కడల్స్ సహకారంతో హైదరాబాద్‌కు చెందిన లిటిల్ వన్స్ ఫౌండేషన్ ద్వారా(బాల్ ఆరోగ్య సంవర్ధిని యూనిట్) ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. దాదాపు 600 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులను అందించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ అనిత, శ్రీదేవి, బాల్ ఆరోగ్య సమర్దన్ చైర్మన్ విద్యాభూషన్, మేనేజింగ్ డైరెక్టర్ రాజేశ్వరరావు, సీఈవో నరేందర్‌రావు, అసిస్టెంట్ జనరల్ మేనేజర్ శ్రీలత, పూజ, బాబు, నీలిమ, దివ్య, ప్రియదర్శిని, మార్కెటింగ్ టీం కిరణ్ ఉన్నారు.

కారు, ఆటో ఢీ : ఇద్దరికి గాయలు

దేవరకద్ర, డిసెంబర్ 18 : మండల కేంద్రంలోని ఆర్‌వోబీపై కారు, ఆటో ఢీకొన్న ఘటనలో ఇద్దరికి గాయాలయ్యాయి. స్థానికుల కథనం ప్రకారం.. బుధవారం మరికల్ నుంచి మహబూబ్‌నగర్ వెళ్తున్న బొలేరో లారీని ఓవర్‌టేక్ చేయబోయి ఎదురుగా వస్తున్న కారును ఢీకొట్టడంతో కారులో ప్రయాణిస్తున్న ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. వీరిని చికిత్స నిమిత్తం జిల్లా దవాఖానకు తరలించారు. ఈ ప్రమాదంతో వాహనాలు భారీగా నిలిచిపోగా, పోలీసులు ట్రాఫిక్‌ను క్లియర్ చేశారు.

గుర్తు తెలియని శవం లభ్యం

మూసాపేట, డిసెంబర్ 18 : అడ్డాకుల మండలం కాటవరం శివారులో 44వ జాతీయ రహదారి పక్కనే గుర్తు తెలియని శవం లభ్యమైనట్లు ఎస్సై శ్రీనివాసులు తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ మృతి చెందిన వ్యక్తి 40ఏండ్ల వయస్సు వరకు ఉంటుందని, నాలుగు రోజుల కిందట మృతిచెందినట్లు అనుమానం వ్యక్తం చేశారు. ఆచూకీ తెలిసిన వారు 87126 59353, 8712659316 ఫోన్ నెంబర్లను సంప్రదించాలని సూచించారు.

పాతమొల్గర వాగులో..

భూత్పూర్, డిసెంబర్ 18 : మండలంలోని పాతమొల్గర వాగులో శవం లభ్యమైనట్లు ఎస్సై చంద్రశేఖర్ తెలిపారు. ఎస్సై కథనం ప్రకారం.. పాతమొల్గర వాగులో శవం ఉన్నట్లు గ్రామస్తులు సమాచారం ఇవ్వగా, పోలీసులు వచ్చి పరిశీలించారు. మృతుడు ఖిల్లాఘణపురం గ్రామానికి చెందిన శ్రీను(33)గా గుర్తించారు. మృతుడి తల్లి వెంకటమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

పేకాట స్థావరంపై దాడులు

మక్తల్, డిసెంబర్ 18 : పేకాట ఆడుతున్న స్థావరంపై దాడులు చేసి ముగ్గురిని అదుపులోకి తీసుకున్నట్లు ఎస్సై భాగ్యలక్ష్మిరెడ్డి తెలిపారు. మండలంలోని జల్లేర్ శివారులోని కురుమయ్య పొలంలో మంగళవారం సాయంత్రం పేకాట ఆడుతున్న ముగ్గురిని అదుపులోకి తీసుకున్నామన్నారు. అలాగే రూ.3,740 నగదు, ఏడు బైక్‌లు, నాలుగు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వెల్లడించారు.

గ్రంథాలయం తనిఖీ

మూసాపేట, డిసెంబర్ 18 : అడ్డాకుల గ్రంథాలయాన్ని సంస్థ జిల్లా చైర్మన్ మల్లు నర్సింహారెడ్డి మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేసి పాఠకులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. గ్రంథ పాలకుడు లేడని సహాయకుడు కుర్మయ్య తెలిపారు.

చట్టాలపై అవగాహన అవసరం

మాట్లాడుతున్న జిల్లా కార్యదర్శి ఇందిర

మహబూబ్‌నగర్, డిసెంబర్ 18 : మహిళలకు చట్టాలపై అవగాహన అవసరమని న్యాయ సేవాధికార సంస్థ జిల్లా కార్యదర్శి ఇందిర అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ఏనుగొండ గ్రామ పంచాయతీ కార్యాలయంలో న్యాయ అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మహిళల చట్టాలు, లీగల్ సర్వీసెస్ యాక్ట్, పోక్సో, డీవీసీ గురించి వివరించారు. న్యాయ సమస్యలుంటే లోక్ అదాలత్‌లో పరిష్కరించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా వెల్ఫేర్ అధికారి జరీనాబేగం, సెంటర్ అడ్మినిస్ట్రేషన్ సౌజన్య, కౌన్సిలర్ జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజనంలో నాణ్యత లోపిస్తే చర్యలు

ఉపాధ్యాయులతో మాట్లాడుతున్న జెడ్పీ సీఈవో

దామరగిద్ద, డిసెంబర్ 18 : మండలంలోని మొగల్‌మడ్క జెడ్పీహెచ్‌ఎస్‌ను జెడ్పీ సీఈవో భాగ్యలక్ష్మి బుధవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థుల కోసం తయారు చేసిన మధ్యాహ్న భోజనం నాణ్యతను పరిశీలించారు. అంతకు ముందు బియ్యం, పప్పు, కూరగాయలు ఇతర సరుకులను తనిఖీ చేశారు. వంట వండేటప్పుడు పరిశుభ్రత పాటించాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఉపాధ్యాయులకు సూచించారు. నాణ్యత లోపిస్తే చర్యలు తప్పవన్నారు. ఆయన వెంట ఎంపీడీవో సాయిలక్ష్మి తదితరులు ఉన్నారు.

పరిశుభ్రత పాటించాలి..

ఊట్కూర్, డిసెంబర్ 18 : మధ్యాహ్న భోజనం నాణ్యతగా అందించాలని ఎంపీడీవో ధనుంజయగౌడ్ హెచ్చరించారు. బుధవారం ఆయన మండలంలోని బిజ్వారం, కొత్తపల్లి గ్రామాల్లో ప్రభుత్వ బుడులను సందర్శించి మధ్యాహ్న భోజనం వంటలను పరిశీలించారు. ఎఫ్‌సీఐ నుంచి బియ్యం నాసిరకంగా సరఫరా చేస్తే వెంటనే సంబంధిత అధికారుల దృష్టికి తేవాలని, విద్యార్థులకు తాజా కూరగాయలు, గుడ్లు వడ్డించాలని ఆదేశించారు. కిచెన్ గదులను పరిశీలించి నిరంతరం పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. మధ్యాహ్న భోజనం రికార్డులను తనిఖీ చేశారు.

కేజీబీవీ పాఠశాల తనిఖీ..

జడ్చర్ల, డిసెంబర్ 18 : జడ్చర్ల మండలంలోని దేవునిగుట్ట వద్ద గల కేజీబీవీ పాఠశాలను బుధవారం మండల విద్యాశాఖ అధికారిణి మంజులాదేవి తనిఖీ చేశారు. అనంతరం విద్యార్థినులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు.

తనిఖీ చేసిన ఎంపీడీవో..

మాగనూరు, డిసెంబర్ 18 : మండల కేంద్రంలోని కస్తూర్బాగాంధీ విద్యాలయంతోపాటు నేరడగం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని ఎంపీడీవో రహ్మతుద్దీన్ బుధవారం పరిశీలించారు. తొమ్మిది రోజులుగా ఉపాధ్యాయులు లేకపోవడంతో ఇబ్బందిగా మారిందని విద్యార్థులు ఎంపీడీవో దృష్టికి తీసుకెళ్లారు.

కేంద్ర హోంమంత్రి రాజీనామా చేయాలి

మక్తల్‌లో నిరసన తెలుపుతున్న అంబేద్కర్ యువజన సంఘం నాయకులు

మక్తల్, డిసెంబర్ 18 : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌ను పార్లమెంట్ సాక్షిగా అవమానపరిచిన కేంద్ర హోం మంత్రి అమిత్ షా వెంటనే రాజీనామా చేయాలని అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో బుధవారం మక్తల్‌లో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. అంబేద్కర్ పేరును మళ్లీ, మళ్లీ స్మరించడం కంటే దేవుడిని స్మరిస్తే ఏడు జన్మలకు సరిపడా స్వర్గమైన దొరుకుతుందని చెప్పడం విచారకరమన్నారు. హోం మంత్రి రాజీనామా చేయకపోతే ఆందోళన చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం నాయకులు పృథ్వీరాజ్, వెంకటేశ్, శ్రీనివాస్, రాజు, సురేశ్, నర్సింహులు, మద్దిలేటి తదితరులు పాల్గొన్నారు.

కొవ్వొత్తులతో నిరసన..

ఊట్కూర్, డిసెంబర్ 18 : అంబేద్కర్‌పై కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా చేసిన అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ బుధవారం మండలకేంద్రంలో అంబేద్కర్ సంఘం నాయకులు కొవ్వొలతో నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం మండలాధ్యక్షుడు శంకర్, మాజీ జెడ్పీటీసీ అరవింద్‌కుమార్, యజ్ఞేశ్వర్‌రెడ్డి, నారాయణ, దశరథ్, తిమ్మప్ప, భరత్, నర్సింహులు, అశోక్, ఆర్యన్ పాల్గొన్నారు.

వైద్యుడికి సన్మానం

మహబూబ్‌నగర్ అర్బన్, డిసెంబర్ 18 : జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ క్లినిక్‌కు నూతనంగా నియమితులైన డాక్టర్ రమాకాంత్‌ను బుధవారం ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగులు సన్మానించారు. కార్యక్రమంలో రిటైర్డ్ ఉద్యోగుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు రాజసింహుడు వినీత్, భగవంతు, ఉమేశ్, కేఆర్ రెడ్డి, నర్సింహులు ఉన్నారు.

సీసీ కెమెరాలు ప్రారంభించి మాట్లాడుతున్న కాంగ్రెస్ నేత శివకుమార్‌రెడ్డి, పక్కన ఎస్సీ యోగేశ్‌గౌతమ్

కాంగ్రెస్ నాయకుడితో కలిసి సీసీ కెమెరాలు ప్రారంభించిన ఎస్సీ

నారాయణపేట రూరల్, డిసెంబర్ 18 : నారాయణపేట రూరల్ పోలీస్‌స్టేషన్‌లో సీసీ కెమెరాల ప్రారంభోత్సవాన్ని ఎలాంటి హోదాలేని, ప్రజాప్రతినిధి కాని ఒక కాంగ్రెస్ నాయకుడితో కలిసి ఎస్సీ సీసీ కెమెరాలను ప్రారంభించడంపై పలు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. సదరు కాంగ్రెస్ నాయకుడితో సీసీ కెమెరాలను ప్రారంభించడమే కాకుండా ఆయనతో ప్రసంగం ఇప్పించడం పోలీసులకు తగునా అని పలువురు ప్రశ్నిస్తున్నారు. బుధవారం నారాయణపేట రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని జాజాపూర్‌లో 26, పోలీస్‌స్టేషన్‌లో 3, కొల్లంపల్లిలో 11, చిన్నజట్రంలో 5, అప్పిరెడ్డిపల్లిలో 6 చొప్పున 51 సీసీ కెమెరాలను ఎస్సీ యోగేశ్ గౌతం, కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు కుంభం శివకుమార్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ సదాశివరెడ్డితో కలిసి ప్రారంభించారు. కార్య క్రమంలో సీఐ శివశంకర్, ఎస్సైలు రాముడు, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

నిధులు మంజూరు చేయాలి

మక్తల్, డిసెంబర్ 18 : మక్తల్ నియోజకవర్గంలో రోడ్ల నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయాలని పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్కకు మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి బుధవారం వినతిపత్రం అందజేశారు. ఇందుకు రూ.47కోట్లు కేటాయించాలని మంత్రి దృష్టికి తీసికెళ్లగా, సానుకూలంగా స్పందించారన్నారు.

టీజీ పీఈసెట్ నిర్వహణతో పీయూకు మరింత ప్రతిష్ఠ

మహబూబ్‌నగర్ విద్యావిభాగం, డిసెంబర్ 18 : రాష్ట్ర ఉన్నత విద్యామండలి టీజీ పీఈసెట్ నిర్వహణ బాధ్యతలు పాలమూరు యూనివర్సిటీకి అప్పగించడం ఉమ్మడి పాలమూరుకు మరింత గర్వకారణమని పీయూ వైస్‌చాన్స్‌లర్ జీఎన్ శ్రీనివాస్ అన్నారు. బుధవారం యూనివర్సిటీ పరిపాలన భవనంలో ఆయన మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో ఉన్నత విద్యా విభాగానికి సంబంధించిన వివిధ సెట్ పరీక్షల నిర్వహణ బాధ్యతలను ఆయా విశ్వవిద్యాలయాలు నిర్వహించేందుకు ఉన్నత విద్యామండలి ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. ఇందులో భాగంగానే పాలమూరు యూనివర్సిటీకి టీజీ ఫిజికల్ ఎడ్యుకేషన్ సెట్ బాధ్యతలు అప్పగించడం ఎంతో సంతోషించదగ్గ పరిణామమన్నారు. వచ్చే విద్యా సంవత్సరం 2025-26లో బీపెడ్, యూజీడీఎడ్ కోర్సుల్లో అడ్మిషన్ పొందడానికి అర్హత పరీక్షలను పీయూ మొట్టమొదటి సారి నిర్వహిస్తున్నదన్నారు. వీటిని పకడ్బందీగా నిర్వహిస్తే యూనివర్సిటీ ప్రతిష్ఠ మరింత పెరుగుతుందని, తెలంగాణ వ్యాప్తంగా వర్సిటీకి మంచి పేరు వస్తుందన్నారు. తెలంగాణ విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ బాలకృష్టారెడ్డిని బుధవారం హైదరాబాద్‌లో పీయూ వైస్‌చాన్స్‌లర్ శ్రీనివాస్ మర్యాద పూర్వకంగా కలిసి టీజీ పీఈ పెట్ నిర్వహణ బాధ్యతలు అప్పగించినందుకు కృతజ్ఞతలు తెలిపారు.

జనవరిలో న్యాక్ బృందం పర్యటన..

పాలమూరు యూనివర్సిటీకి న్యాక్ గడువు ముగియడంతో నాక్ బృందం పర్యటనకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని పీయూ వైస్‌చాన్స్‌లర్ శ్రీనివాస్ తెలిపారు. వచ్చే ఏడాది జనవరి చివరి వారంలో, ఫిబ్రవరి మూడో వారం, మార్చి మొదటి వారంలో న్యాక్ పీర్ బృందం పీయూను సందర్శిస్తుందన్నారు.

24న సౌత్‌జోన్ క్రికెట్ జట్టు ఎంపికలు

సౌత్‌జోన్, ఆల్ ఇండియా ఇంటర్ యూనివర్సిటీ